క్లుప్తంగా

ఎల్లార్తి దర్గాలకు పోటెత్తిన భక్తులు



ఎల్లార్తి దర్గాలను దర్శనం చేసుకుంటున్న భక్తులు

హొళగుంద: ఎల్లార్తి గ్రామంలో వెలిసి శేక్షావలి, షాషావలి దర్గాలను గురువారం భక్తులు దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ తదితర దూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. అలాగే హొళగుంద సాయిబన్న, చిణిగితాతా దర్గాలు, షిర్డిసాయి బాబా ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు.

ముగిసిన పోతులింగేశ్వర స్వామి ఉత్సవాలు

హొళగుంద: ఈనెల 23న గజ్జహళ్లీ గ్రామంలో ప్రారంభమైన పోతులింగేశ్వరస్వామి జాతర ఉత్సవాలు గురువారం వసంతోత్సవంతో ముగిశాయి. రథోత్సవం, లంకాదహనం, సామాజిక నాటకాలు, బల ప్రదర్శనలు, పల్లె చిన్నారుల కోలాటాలు తదితర కార్యక్రమాలు అలరించాయి. చుట్టుపక్కల గ్రామాలతో పాటు పొరుగున ఉన్న కర్ణాటక నుంచి భక్తులు ఉత్సవాలకు హాజరయ్యారు. ముగింపులో భాగంగా పోతులింగేశ్వరస్వామికి ఆకు పూజ, అభిషేకాలు, మహా మంగళహారతి తదితర పూజలు చేపట్టారు.

నివాళి

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి పట్టణానికి చెందిన బెస్త నరేష్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. వైఎస్సార్‌సీపీ నాయకులు కంగాటి రామ్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి తదితరులు గురువారం వెల్దుర్తికి చేరుకుని నరేష్‌కుమార్ మృతదేహంపై పూల మాలలు వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

కనుల పండువగా భీమ లింగేశ్వర స్వామి రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

చిప్పగిరి: మండలంలోని బెల్డోణ గ్రామంలో భీమలింగేశ్వర స్వామి రథోత్సవం గురువారం కనుల పండువగా జరిగింది. వేద పండితులు రామనాథ శాస్త్రి ఆధ్వర్యంలో సంప్రదాయ బద్ధంగా రథోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు కొబ్బరి కాయలు కొట్టి, మొక్కులు చెల్లించుకున్నారు.


ఘనంగా సాయిబన్న దాదా గంధం



సాయిబన్న దాదా దర్గాను దర్శించుకుంటున్న భక్తులు

హొళగుంద: మండల కేంద్రంతో పాటు కర్ణాటక రాష్ట్ర ప్రజల ఆరాధ్య దేవుడిగా వెలుగొందుతున్న హొళగుంద సాయిబన్న దాదా గంధం వేడుకలు గురువారం రాత్రి నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. సంప్రదాయ పద్ధతిలో మేలుమరే వంశికులకు సంబంధించిన మంచద మనే నుంచి గంధాన్ని గుర్రంపై ఊరేగింపుగా దర్గాకు తీసుకెళ్లగా శుక్రవారం దర్గాకు చేరుకోవడంతో ఉరుసు ఘనంగా జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. వేడుకల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం నుంచి స్థానికులు, కర్ణాటక ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తాతను దర్శించుకున్నారు. శుక్రవారం ఉరుసు, శనివారం జియారత్ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి.

నిఘా నేత్రం



సీసీ కెమెరా ఏర్పాటు చేసిన వాహనం

తుగ్గలి: ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నిఘా నేత్రాలను ఏర్పాటు చేసింది. వాహనాలను ఎన్నికల పరిశీలకులు, అధికారులు వినియోగించనున్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా చిత్రీకరించనున్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు కేటాయించిన మండలాల్లోనే వాహనాలు ఉండనున్నాయి.

జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యం

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి
- ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



కరపత్రాలు పంచి, ఓటు వేయాలని కోరుతున్న బీవై రామయ్య, కంగాటి శ్రీదేవి

పత్తికొండ రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని దూదేకొండ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి ఓటు వేయాలని కోరారు. ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు. అందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మరోసారి తమను గెలిపించాలని కోరారు. ప్రచారంలో సర్పంచు ముజుబుర్‌రహిమాన్, లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి నరసింహయ్యాచారి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, నాయకులు కోడెం పెద్ద ఆంజనయ్య, వడ్డే వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సులేమాన్, రంగన్న, బాలు పాల్గొన్నారు.

పత్తికొండలో..

స్థానిక కొండగేరిలో గురువారం మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ ఎన్నికల ప్రచారం చేపట్టారు. సర్పంచు కొమ్ము దీపిక, ఉపసర్పంచు కళావతి, పార్టీ నాయకులు కంగాటి వసంతమ్మ, కంగాటి రమ్యతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కంగాటి శ్రీదేవిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ నారాయణదాస్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, వార్డు మెంబర్ సుంకన్న పాల్గొన్నారు.



పత్తికొండలో ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, మహిళా నాయకులు



ఆగవేలిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కేశ సుభాషిణి

కృష్ణగిరి: మండల పరిధిలోని ఆగవేలి, సంగాల గ్రామాల్లో గురువారం ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కేశ సుభాషిణి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు కురువ మహాదేవమ్మ, కురువ అంజినమ్మ, మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడుతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరించి మరోసారి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి, భీమిరెడ్డి, నాయకులు తెలుగు వెంకటేష్, గిడ్డయ్య, చిన్న మద్ది, తిమ్మప్ప, హనుమంతు, రామకృష్ణ, మద్దయ్య, పెద్ద సుంకన్న, వడ్డే మద్దయ్య, సుంకన్న పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కంగాటి రామ్మోహన్‌రెడ్డి

వెల్దుర్తి (కృష్ణగిరి): మండల పరిధిలోని శ్రీరంగాపురం, లక్షుంపల్లె గ్రామాల్లో వైస్సార్‌సీపీ నాయకుడు కంగాటి రామ్మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడు దేశ సమీర్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని గెలిపించాలని కోరారు.



లక్షుంపల్లిలోపార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల పరిధిలోని లక్షుంపల్లి, శ్రీరంగాపురం గ్రామాలకు చెందిన 23 కుటుంబాలు గురువారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. లక్షుంపల్లి పార్టీ నాయకులు కృష్ణ, చంద్ర, రామాంజనేయులు, అయ్యస్వామి, మనోహర్, శ్రీ రంగాపురం నాయకులు ఆధ్వర్యంలో లక్షుంపల్లి ఉల్చాల మద్దిలేటి, లక్ష్మయ్య, రాజు, హరి, గోవిందు, రమణయ్య, మధు, దేవేంద్ర, మహేష్, శ్రీరంగాపురం సీతారాముడు, గోపాల్, ఆదిరాముడు, రామ్మూర్తి, రమేష్, రాజశేఖర్, సుంకన్న, శివ తదితరులు పార్టీలో చేరారు. వారికి వైఎస్సార్‌సీపీ నాయకులు కంగాటి రామ్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, మండల ఇన్‌చార్జ్ సమీర్‌కుమార్‌రెడ్డిలు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

కృష్ణగిరి: మండల పరిధిలోని చిట్యాలకు చెందిన 25 టీడీపీ కుటుంబాలు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన నక్క నాగేష్, పులి, నామాలకుంట హరికృష్ణ, గజ్జన్న, రాంపల్లి బజారి, గోకులపాడు మాధవ్‌కృష్ణ, నామాలకుంట బాలరాజు, సుంకన్న, టమాట మాధవకృష్ణ, ఈడిగ జయన్న, ఖాజ, ముక్కెల్ల మధురంగడు, లాల్‌స్వామి, తలారి కృష్ణ, చిన్న ఓబులేసు, పెద్ద ఓబులేసు, పులికొండ, తదితరులు పార్టీలో చేరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. పత్తికొండలోని స్వగృహంలో వీరికి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, నాయకులు రామిరెడ్డి, రఘుపతిరెడ్డి, బాల ఈశ్వరయ్య, ఉలువ మధు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి



చిన్నహోతూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న బుసినె విరూపాక్షి

- వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి

ఆస్పరి: వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఆ పార్టీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి సూచించారు. గురువారం మండలంలోని బిణిగేరి, చిన్నహోతూరు గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. బిణిగేరిలో కైరుప్పల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రామాంజిని, సుంకన్న, వీరేష్, మహానంది, నరసన్న, సూరి, సుంకన్న, భీమన్న, సుధాతో పాటు 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి విరూపాక్షి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించి ఓటేయాలని కోరారు. బిణిగేరిలోని పంచలింగేశ్వరస్వామి, చిన్నహోతూరులోని సిద్దరామేశ్వర స్వామి ఆలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, సర్పంచులు హరిక్రిష్ణ, వెంకటేష్, కేడీసీసీ బ్యాంకు జిల్లా డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, మండల సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్దన్ పాల్గొన్నారు.



బిణిగేరిలో పార్టీలో చేరిన కైరుప్పలవాసులతో విరూపాక్షి

ఎంపీటీసీ మాజీ సభ్యుడు వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో విరూపాక్షి

ఆలూరు రూరల్: స్థానిక పార్టీ కార్యాలయంలో టీడీపీ వాల్మీకి సాధికార కమిటీ జిల్లా కన్వీనర్, ఆలూరు ఎంపీటీసీ మాజీ సభ్యుడు భాస్కర్ నాయుడుతో పాటు 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. అలాగే హాలహర్వి మండలం మాచనూరు గ్రామ టీడీపీ ఉప సర్పంచ్ పోతప్ప వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి విరూపాక్షి కండువాలు వేసి ఆహ్వానించారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు భాస్కర్ మాట్లాడుతూ విరూపాక్షి విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కో–కన్వీనర్ వీరేష్, ఆలూరు ఉప సర్పంచ్ రవి కుమార్, నాయకులు రామాంజనేయులు, శ్రీధర్, గిరి, కిరణ్ ఉన్నారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విరూపాక్షి, సురేంద్రరెడ్డి

మంచిని వివరించి ఓటు అడగండి

ఆలూరు: ఐదేళ్లలో జగనన్న చేసిన మంచి పనులను వివరించి ప్రజలను ఓటేయాలని కోరాలని వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. జిల్లా జేసీఎస్ కోర్డినేటర్, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు తెర్నేకల్ సురేంద్రరెడ్డితో కలిసి ఆయన గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా విరూపాక్షి, సురేంద్రరెడ్డి, జేసీఎస్ జిల్లా ఇన్ చార్జ్ శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడారు. ఐదేళ్ల కాలంలో సంక్షేమ పథకాలను కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారన్నారు. ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు మాయమాటలను కూడా ప్రజలకు వివరించాలన్నారు. టీడీపీకి ఓటేస్తే పథకాలు ఆగిపోతాయని ప్రతిఒక్కరికీ చెప్పాలన్నారు. అనంతరం 'జగన్ కోసం సిద్ధం' పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ నాయకులు రామిరెడ్డి, మారయ్య, షఫిఉల్లా, బసవరాజ్, శేషప్ప, మల్లికార్జున, రాజారెడ్డి, శ్రీనివాసులు, ఈషా పాల్గొన్నారు.

మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి



ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ కళ్యాణ్

దేవనకొండ: ప్రజలు మలేరియాపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కళ్యాణ్ సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం దేవనకొండ పీహెచ్‌సీలో డాక్టర్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మలేరియా వ్యాధి గురించి వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సాయిబాబా, పీహెచ్‌సీ సూపర్‌వైజర్స్ రంగస్వామి, జయలక్ష్మి, హనుమంతమ్మ, శ్రీధర్, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఆలూరు రూరల్: మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దామని మొలగవల్లి పీహెచ్‌సీ డాక్టర్ రేష్మా అన్నారు. గురువారం మండలంలోని మొలగవల్లి పీహెచ్‌సీ కేంద్రంలో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆడ దోమ కుట్టడంతో మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఎంపీహెచ్ఈఓ ఆంథ్రూస్, హెల్త్ సూపర్‌వైజర్లు చంద్రకళ, బాషా, ల్యాబ్ టెక్నీషియన్ పురుషోత్తం, ఏఎన్‌ఎంలు, నిర్మల, చంద్రకళ, పద్మావతి ఉన్నారు.

ఎన్నికల పరిశీలకుల రాక

కర్నూలు (టౌన్): కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు పీసీ జాఫర్, అలాగే పత్తికొండ, ఆదోని, ఆలూరు నియోజకవర్గాలకు సంబంధించి మీర్ తారీఖ్ అలీ గురువారం కర్నూలు ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకున్నారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ ఎన్నికల పరిశీలకులను కలిసి బొకే అందజేశారు.



ఎన్నికల పరిశీలకులకు బొకే అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి భార్గవతేజ

కర్ణాటక మద్యం స్వాధీనం

కోసిగి: జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మండల పరిధిలోని కడదొడ్డి గ్రామంలో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా అక్రమ మద్యం పట్టుబడినట్టు సెబ్ సీఐ మహబూబ్ బాషా, ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. గురువారం ఉదయం గ్రామ శివారులో ఓ వ్యక్తి బైక్‌పై మద్యం తరలిస్తూ పోలీసులను గమనించి బైక్‌ను వదిలి పరారైనట్లు తెలిపారు. 6 బాక్సుల కర్ణాటక మద్యం ప్యాకెట్లను గుర్తించి బైక్‌తో పాటు మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పరారైన నిందితుడు కడదొడ్డి గ్రామానికి చెందిన గోతులదొడ్డి దొడ్డయ్యగా గుర్తించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

కృష్ణగిరి: మండల పరిధిలోని చిట్యాల, కోయిలకొండ గ్రామాల మధ్య గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వెల్దుర్తి మండల పరిధిలోని రత్నపల్లె గ్రామానికి చెందిన గొల్ల అనంతయ్య(29) మృతి చెందాడు. హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న అనంతయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి రెండ్రోజుల క్రితం భార్య స్వగ్రామమైన కోయిలకొండకు శుభకార్యం నిమిత్తం వెళ్లాడు. గురువారం సాయంత్రం ఒడిబియ్యం కార్యక్రమం పూర్తి చేసుకుని పక్క ఊరిలోని చిట్యాల గ్రామంలో బంధువుల వద్దకు బైక్‌పై వెళ్లి కోయిలకొండకు తిరిగి వస్తుండగా మార్గమధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. బైక్‌పై నుంచి కింద పడిన అనంతయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య రామేశ్వరి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.



ఘటనా స్థలంలో మృతుడు అనంతయ్య

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ఆలూరు రూరల్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మద్దమ్మ అన్నారు. మండల పరిధిలోని అరికెర గ్రామంలో ఓ బాలిక ఇటీవల పదో తరగతి 441 మార్కులతో పాసైంది. అయితే బాలికకు తల్లిదండ్రులు త్వరలో పెళ్లి చేయాలని నిశ్చయించుకున్నారు. విషయం తెలుసుకున్న ఆలూరు సీడీపీఓ మద్దమ్మ, సూపర్‌వైజర్ పద్మావతితో కలిసి గురువారం గ్రామానికి వెళ్లి తల్లి దండ్రులకు సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాగా చదివించి ప్రయోజరాలిని చేయాలని సూచించారు. వివాహ వయసు వచ్చిన తరువాత పెళ్లి చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా నేరస్తులవుతారని హెచ్చరించారు.

28 నుంచి ఇస్కాన్‌లో ప్రహ్లాద బడి వేసవి శిబిరం

కర్నూలు కల్చరల్: ఇస్కాన్ ఆధ్వర్యంలో స్థానిక భగీరథ కాంప్లెక్స్‌లోని పూరి జగన్నాథ మందిరంలో ఈనెల 28 నుంచి ప్రహ్లాద బడి వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ బాధ్యులు రఘునందన సేవక దాస్ తెలిపారు. మృదంగం, చిత్రలేఖనం, కరతాళాలు, భగవద్గీత శ్లోకాలు, అన్నమయ్య కీర్తనలు, హరినామ జపం అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మే 18వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు తరగతులు జరుగుతాయని తెలిపారు. వివరాలకు 95053 77520, 99891 47723 నంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

ఆలూరు అసెంబ్లీకి 25 నామినేషన్లు దాఖలు

ఆలూరు రూరల్: ఆలూరు అసెంబ్లీకి మొత్తం 25 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి రాము నాయక్ తెలిపారు. గురువారం ఆలూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి, ఆయన సతీమణి రామాంజనమ్మ తరపున వైఎస్సార్‌సీపీ నాయకులు ఒక సెట్టు నామినేషన్ ఆర్ఓ రాము నాయక్‌కు అందించారు. గురువారం ఒక్క రోజే 10 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.



విరూపాక్షి తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

షేక్షావలి, షాషావలి దర్గాల హుండీ కానుకల లెక్కింపు

హొళగుంద: జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాల హుండీ కానుకల లెక్కింపును గురువారం ప్రారంభించారు. విజయవాడ నుంచి వచ్చిన ఈఓ అబ్దుల్ ఖుద్దూస్, సూపరిటెండెంట్ షేక్ హైరాన్ బాషాల ఆధ్వర్యంలో కానుకల లెక్కిపు ప్రారంభించారు. కాగా దర్గాల అభివృద్ధిపై గ్రామానికి చెందిన పెద్దలు రాజశేఖర్‌రెడ్డి, వైకుంఠం, సర్దార్, రంగస్వామి, మల్లి తదితరులు వక్ఫ్‌బోర్డ్ అధికారును నిలదీశారు. 2014 నుంచి దర్గాలు వక్ఫ్‌బోర్డు ఆధీనంలోకి వెళ్లినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.కోట్లలో ఆదాయం వస్తున్నా ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. తరచూ కానుకల లెక్కింపు సమయంలో వచ్చి మొత్తం మూటకట్టుకుని వెళ్లడమే తప్ప గ్రామంలోని దర్గాల అభివృద్ధికి ఖర్చు చేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని వక్ఫ్‌బోర్డ్ అధికారులు సర్దిచెప్పి కానుకల లెక్కింపును ప్రారంభించారు. లెక్కింపు పూర్తి కాకపోవడంతో ఆదాయం ఎంత వచ్చిందనేది తెలియరాలేదు.



హుండీ కానుకలు లెక్కిస్తున్న దృశ్యం

జగనన్న పాలనలో ముస్లింలకు అధిక ప్రాధాన్యత

- వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి



పార్టీలో చేరిన టీడీపీ నాయకుడు సినిమా గోపాల్‌రెడ్డి, ఆయన అనుచరులతో విరూపాక్షి, సురేంద్రరెడ్డి

హొళగుంద: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ముస్లింలకు అధిక ప్రాధాన్యత లభించిందని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి అన్నారు. గురువార హొళగుంద ఈబీసీ కాలనీలో ఎస్డీపీఐ ఆధ్వర్యంలో ముస్లింలు భారీ ఎత్తున సమావేశమై విరూపాక్షికి మద్దతు ప్రకటించారు. వారి ఆహ్వానం మేరకు విరూపాక్షితో పాటు పార్టీ నియోజకవర్గ నాయకులు వైకుంఠం మల్లికార్జునచౌదరి, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి, బళ్లారి డిప్యూటీ మాజీ మేయర్ శశికళ, ఆమె భర్త కృష్ణమోహన్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్ ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. మరోసారి జగనన్నను గెలిపిస్తే ముస్లింల అభివృద్ధికి మరింత కృషి చేస్తారన్నారు. బీజేపీతో జతకట్టి వస్తున్న చంద్రబాబును నమ్మొద్దన్నారు. తాను గెలిచిన వెంటనే నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైన రోడ్డు, తాగునీటి సమస్య లేకుండా చేస్తానన్నారు. హొళగుందలో ముస్లింల సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

వైఎస్సార్‌సీపీలో సినిమా గోపాల్‌రెడ్డి చేరిక..

మండల కేంద్రానికి చెందిన సినిమా గోపాల్‌రెడ్డి ఆయన సోదరుడు సురేంద్రరెడ్డి 100 మంది అనుచరులతో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి విరూపాక్షి పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే కోగిలతోటకు చెందిన దాదాపు 50 మంది టీడీపీ నాయకులు, మద్దతుదారులు వైఎస్సార్‌సీపీలో చేరారు. జగనన్న సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫివుల్లా, నాయకులు ఈశా, వెంకటరెడ్డి, ప్రహ్లాద రెడ్డి, శేషప్ప, ఎంపీటీసీ మల్లికార్జున, రామకృష్ణ, సోమిరెడ్డి, దొడ్డబసప్ప, పంపాపతి పాల్గొన్నారు.